# ప్రమాదకరంగా వంతెనలు

**- మరమ్మతులు మరిచిన అధికారులు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు**

**ప్రజాశక్తి - ఆదోని**

పట్టణంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. చిన్న గుంత పడినా కనీసం గంపెడు గ్రావెల్ కూడా వేయని పరిస్థితుల్లో సంబంధిత అధికారులు ఉన్నారు. పట్టణంలో ఉన్న రెండు బ్రిడ్జిలు రోజురోజుకు శిథిలావస్థకు చేరుతున్నాయి. వాటికి పడిన గుంతలు పడడంతో, వాటిని గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారు. శ్రీనివాస్ భవన్ నుంచి తిమ్మారెడ్డి బస్టాండ్ వరకు ఉన్న పాత బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలు నిలిపివేశారు. ప్రస్తుతం ఆ బ్రిడ్జి ఎప్పుడు కూలుతుందోనన్న భయాందోళన నెలకొంది. రేణుకాంబ హోటల్ పక్కన సైడ్‌వాల్ పూర్తిగా కూలిపోయింది. రైల్వే లైన్ ఉన్న ప్రాంతంలో మాత్రమే బ్రిడ్జికి ఇనుపరాడ్లతో సపోటర్స్ ఏర్పాటు చేశారు. మిగతా ప్రాంతమంతా వదిలేయడంతో వర్షాకాలంలో చిన్నపాటి వర్షం వచ్చినా కింద పడిన దాఖలాలు ఉన్నాయి. అది మరిచి ఎవరైనా నిలిచి ఉంటే తలపై పడి ప్రాణాపాయం జరిగే ప్రమాదం ఉందని పలువురు చెబుతున్నారు. బ్రిడ్జి కింద చిరు వ్యాపారులు నిత్యం వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. ద్విచక్ర వాహనాలైతే కింద పడడం ఖాయమని పలువురు వాపోతున్నారు. కనీసం ప్రమాద హెచ్చరికలు కూడా ఏర్పాటు చేయలేదు. రోడ్డుకిరువైపులా విద్యుత్ స్తంభాలు ఉన్నా అక్కడక్కడ లైట్లు వెలగడం లేదు. గ్రావెల్‌తోనైనా గుంతలు పూడ్చాలని పురవాసులు కోరుతున్నారు. త్వరలో జరిగే వినాయక నిమజ్జనానికి వందలాది వాహనాలు ఆ రోడ్డు గుండానే వెళ్లాల్సి ఉంది. అప్పటికైనా మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

కొత్త బ్రిడ్జిపై పడిన గుంత

ప్రమాదాలు జరగకుండా, శిథిలావస్థకు చేరిన వాటిని తొలగించి ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**కొత్త బ్రిడ్జిపై గుంతలు**

విక్టోరియా పేట నుంచి మాధవరం రోడ్డు రెడ్ చిల్లి వరకు కొత్త బ్రిడ్జి వెళ్తోంది. పాత బ్రిడ్జిపై భారీ వాహనాలకు రాకపోకలు లేకపోవడంతో కొత్త బ్రిడ్జిపై వెళ్లే వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. బ్రిడ్జిపైన అక్కడక్కడ గుంతలు పడి ఇనుప రాడ్లు కనబడుతున్నాయి. గమనించకుండా వేగంగా వాహనాలు వస్తే

కుంగిపోయిన పాత బ్రిడ్జి

# నిబద్ధతకు మారుపేరు హనుమంతు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి**
**- ఎడిషన్ కేంద్రంలో సంతాప సభ**

**ప్రజాశక్తి - కర్నూలు**

ఇటీవల మృతి చెందిన ఆత్మకూరు డివిజన్ ఇన్‌ఛార్జీ హనుమంతు వృత్తి పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి తెలిపారు. శనివారం ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో హనుమంతు సంతాప సభ మిషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి ఎం.మంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. గౌస్‌దేశాయి మాట్లాడుతూ ప్రజాశక్తిలో విలేకరిగా, డివిజన్ ఇన్‌ఛార్జిగా, బాల్‌బాడ్మింటన్ క్రీడాకారుడుగా హనుమంతు శక్తివంచన లేకుండా పని చేశారన్నారు. ప్రజా తంత్ర ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రజాశక్తి ఆర్థికాభివృద్ధికి , ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. హనుమంతు మనమధ్య లేకపోయినా ఆయన ఆశయసాధనకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా మాట్లాడుతూ పత్రిక ఇచ్చిన పిలుపులనందుకుని చక్కటి ఫలితాలు వచ్చే పని చేశారన్నారు. క్రీడా కారునిగా, ప్రజాశక్తి విలేకరిగా, బాల్‌బాడ్మింటన్ క్రీడాకారునిగా ఆయనకు వచ్చిన పరిచయాలను ప్రజాశక్తికి, ప్రజాతంత్ర ఉద్యమానికి ఉపయోగించారని చెప్పారు. వివాహం చేసుకోకుండా సమాజ సేవకు అంకితమైన వ్యక్తి హనుమంతు అని అన్నారు. ప్రజాశక్తి ఎడిషన్ ఇన్‌చార్చి పి.చంద్రయ్య మాట్లాడుతూ పాములపాడు మండలం లింగాల గ్రామంలో 1974 ఆగస్టు ఐదున పుట్టిన హనుమంతు బాల్‌బాడ్మింటన్ క్రీడాకారునిగా జాతీయస్థాయికి ఎదిగారన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 1997లో లింగాలలో సిపిఎం తరుపున వార్డు మెంబర్‌గా ఎన్నికైన ఆయనను ఉప సర్పంచిగా, గ్రామాభివృద్ధి కమిటీ నాయకునిగా లింగాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ముందున్నారని చెప్పారు. 2000 సంవత్సరంలో బషీర్‌బాగ్ ఉద్యమంలో ఆయన పాల్గొన్నారని తెలిపారు. ప్రజాశక్తి అప్పగించిన అనేక కార్యక్రమాలను విజయ వంతంగా ఫలితాలు వచ్చేలా కృషిచేసిన వ్యక్తి మనమధ్య లేకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి ఎం.రాజు, సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి ఎస్ఎడి బాష, అక్కౌంటెంట్ జయలక్ష్మీ, బుక్‌హౌజ్ ఇన్‌చార్జి మధు, కర్నూలు డివిజన్ ఇన్‌ఛార్జి ఎల్లాగౌడ్, మిషన్ సెక్షన్ జగదీశ్వర్‌గౌడ్, బాలు సుబ్బా రాయుడు, డిజైనర్ బి.రాము తదితరులు మాట్లాడారు. హనుమంతుతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ప్రజాశక్తి ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతు చిత్రపటానికి నివాళ్లులర్పిస్తున్న సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ తదితరులు

# చర్చనీయాంశమైన చంద్రబాబు అరెస్టు

**- జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణుల నిరసనలు**

**ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి కర్నూలు**

నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శనివారం ఉదయం సిఐడి పోలీసులు అరెస్టు చేయడం చర్చనీయాంశమైంది. ఈనెల 7న ఆయన అనంతపురం జిల్లా పర్యటన ముగించుకుని నంద్యాల జిల్లా ప్యాపిలి మీదుగా బనగానపల్లెలో బస చేశారు. 8న ఉదయం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ముగించుకుని సాయంత్రం నంద్యాల బహిరంగ సభలో పాల్గొన్నారు. బహిరంగ సభ ముగిశాక ఆయన నంద్యాల ఆర్‌కె ఫంక్షన్ హాలులో బస చేశారు. అర్ధరాత్రి నుంచి ఆయనను అరెస్టు చేస్తారని పుకార్లు వచ్చాయి. టిడిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు ఆర్‌కె ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. 9న ఉదయం 6.45 గంటలకు చంద్రబాబును అరెస్టు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఆర్‌టిసి బస్సులు నిలిపివేయడం, దుకాణ సముదాయాలను మూయించి నిరసన తెలిపారు. ముఖ్య నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడంతో ఆర్‌టిసి బస్సులు యథావిధిగా తిరిగాయి. ఉమ్మడి జిల్లాలో అన్ని ప్రాంతాల్లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్ష పార్టీలన్నీ చంద్రబాబు అరెస్టును ఖండించాయి. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు చెల్లించాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో ఆయన పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రెండు రోజులపాటు ఒక మోస్తరు వర్షం కురిసింది. ఎండుతున్న పంటలకు కొంత ఉపశమనం కలిగినప్పటికీ ఖరీఫ్‌ను పూర్తిస్థాయిలో గట్టెక్కించే స్థాయిలో వర్షం కురవలేదు. ప్రధాన ప్రాజెక్టులు తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు పెద్దగా పెరగలేదు. ఎస్ఐ సెలక్షన్ దేహదారుఢ్య పరీక్షలు వర్షం కారణంగా రెండురోజుల పాటు వాయిదా పడ్డాయి. మూడోరోజు తిరిగి యథావిధిగా కొనసాగాయి. అధిక ధరలు, విద్యుత్ భారాలు తగ్గించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అంతకు ముందు వరుసగా రెండు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మొదటి రోజు సంతకాల సేకరణ, రెండోరోజు సచివాలయాల నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌తో పాటు అన్ని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేసి వినతిపత్రాలు సమర్పించారు. గత రెండు నెలల పాటు ఆకాశాన్నంటిన టమోట ధర ఈవారంలో పూర్తిగా పతనమైంది. కర్నూలు జిల్లా పత్తికొండ, నంద్యాల జిల్లా ప్యాపిలి టమోటా మార్కెట్‌లో 20 కిలోల బాక్సు రూ.50 పలుకడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఆచరణకు నోచుకోలేదని రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆదోని ఒక పోలీసు కానిస్టేబుల్, కర్నూలులో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్యలు చేసుకోవడం చర్చనీయాంశమైంది. అధికారుల వేధింపులా లేక ఆర్థిక ఇబ్బందులు కారణమా అనేది అధికారులు తేల్చని పరిస్థితి ఉంది. ఏదేమైనా పోలీసు కుటుంబాల్లో ఆందోళన మొదలైంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానాలను యుటిఎఫ్ బహిష్కరించింది. జీతాలు రాకుంటే పండగలెలా చేసుకుంటారని ప్రశ్నించారు. హమాలీ కార్మికులకు సమగ్ర రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని వరుసగా నిరసనలు కొనసాగాయి. ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించారు.




# ఆరోగ్య జీవనానికి యోగా

**- మేయర్ రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**
**- రాష్ట్రస్థాయి యోగా పోటీలు ప్రారంభం**

**ప్రజాశక్తి - కర్నూలు స్పోర్ట్స్**

ప్రతి ఒక్కరూ దినచర్యలో సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా సాధన చేయాలని కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కర్నూలు నగరంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, యోగా అసోసియేషన్ ఆఫ్ కర్నూలు ఆధ్వర్యంలో 48వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, సీనియర్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా మేయర్ రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, రాష్ట్ర యోగా సంఘం ఛైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, అవుకు జడ్‌పిటిసి చల్లా శ్రీలక్ష్మి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ యోగా డైరెక్టర్ రవీంద్రనాథ్, జిల్లా క్రీడా శాఖ సిఇఒ పివి.రమణ, కార్పొరేటర్ శ్వేతా రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం సిఇఒ విజయ్ కుమార్, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి హాజరయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ రామయ్య మాట్లాడారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఆరోగ్య జీవనాన్ని కొనసాగించేందుకు యోగా సాధన ఉపకరిస్తుందని తెలిపారు. రాష్ట్ర యోగా సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లావ్యాప్తంగా రోజూ 2 వేల మందికి యోగా ఉచిత సాధన చేయిస్తూ వారి అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడారు. దైనందిన జీవితంలో ప్రతి విద్యార్థి ఫిట్‌నెస్ వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా క్రమం తప్పకుండా యోగా సాధన చేయాలని సూచించారు. క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. అనంతరం కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ... కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగా అభివృద్ధి కోసం పార్కులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు ప్రజలను ఆరోగ్యవంతులు గా చేసేందుకు జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర యోగా సంఘం టెక్నికల్ ఛైర్మన్ సెల్వం, రాష్ట్ర యోగా సంఘం కోశాధికారి మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ మండలి సలహా ఛైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి, నారాయణరెడ్డి, మరికొందరు కార్పొరేటర్లు, ఉమ్మడి 11 జిల్లాల నుంచి 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

రంగం రాష్ట్ర సాంస్కృతిక మహాసభను ప్రారంభిస్తున్న అతిథులు జి.పుల్లయ్య

## రంగం రాష్ట్ర సాంస్కృతిక మహాసభ ప్రారంభం

**ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్**

కర్నూలులోని టిజివి కళాక్షేత్రంలో శనివారం రంగం సాంస్కృతిక సంస్థ ప్రథమ మహాసభలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభసభలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ రెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల ఛైర్మన్ జి.పుల్లయ్య రాయలసీమ క్రిస్టియన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ సతీష్ కుమార్,టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు ప్రతి ఓబులయ్య, కార్యదర్శి మామయ్య, రంగం నిర్వాహకులు అనంత కరుణాకర్ బాబు, రాజేష్ తదితరులు పాల్గొని సభలను ప్రారంభించారు. ర్యాలీగా వెళ్లి కళాకారులు ప్రదర్శనలు డప్పు వాయిద్యాలతో నిర్వహించారు. అనంతరం టిజివి కళాక్షేత్రంలో జరిగిన సదస్సులో అతిథులు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కళాకారులు కళారూపాల ద్వారా పోరాటం చేయాలన్నారు. ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభమైన రంగం సంస్థ మొదటి రాష్ట్ర స్థాయి సాంస్కతి సదస్సును శని, ఆదివారాల్లో కర్నూలులో నిర్వహిస్తున్నట్లు రంగం నిర్వాహకులు రాజేష్ ,కరుణాకర్ బాబు తెలిపారు. ఈరోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ జానపద కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం రెండు గంటలకు పైగా సాగిన వివిధ కళారూపాలు విశేషంగా కట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు.

## అధిక వడ్డీల కాలనాగులపై చర్యలు తీసుకోండి

**కలెక్టర్, ఎస్‌పికి కెవిపిఎస్ విజ్ఞప్తి**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ :** కర్నూలు ఉమ్మడి జిల్లా పరిధిలో దళితులు , పేదల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకుని ఎలాంటి లైసెన్సు లేకపోయినా ఖాళీ బాండ్లపై సంతకాలు చేయించుకుని, అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి, అప్పులు తిరిగి చెల్లించినా.. బాండ్లు వెనక్కి ఇవ్వకుండా పేదల రక్త మాంసాలను జుర్రుకుంటున్న కాలనాగులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు నగరంలోని బుధవారపేట కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు డి విజయమ్మ, ఎన్ జి.కష్ణ, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కె. రాజ్ కుమార్ ఎండి. ఆనంద్ బాబు విలేకరుల సమావేశం మాట్లాడారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఈ అక్రమ వడ్డీ వ్యాపారాలు పెరిగిపోతున్నాయని, రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు ప్రత్యేక దృష్టిని సారించాలని కోరారు. 2016 లో అప్పటి ఉమ్మడి జిల్లా ఎస్‌పి కాల్ మనీ కేసుల పేరుతో ఈ అక్రమ వడ్డీ వ్యాపారులపై ఉక్కు పాదం మోపారన్నారు. అప్పుడు కొంత తగ్గుముఖం పట్టినా.. ప్రస్తుతం అది తిరిగి లేచి పేద ప్రజలపై విషకరాల నృత్యాన్ని చేస్తోందన్నారు. గత వారం రోజుల క్రితం కర్నూలు జిల్లా కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు ఇద్దరు చిన్న పిల్లలతో నిరుపేద దళితులైన భార్యాభర్తలు మమ్మల్ని అక్రమ అపవిల బాధల నుండి రక్షించండి అంటూ వానను సైతం లెక్కచేయకుండా నిలుచుని నిరసన తెలిపారన్నారు.

# చంద్రబాబు అరెస్టు అక్రమం

**తీవ్రంగా ఖండించిన టిడిపి నేతలు**
**చెన్నమ్మ సర్కిల్లో మానవహారం, నిరసన**
**44 నెంబర్ జాతీయ రహదారి దిగ్బంధం**

**ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్**

టిడిపి అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడం అక్రమం అని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి 44వ నెంబర్ జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించి దిగ్బంధనం చేశారు. గౌరవ చరిత మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం వైసిపి ప్రభుత్వానిదన్నారు. ఎలాంటి కారణం చెప్పకుండా నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించారు. కల్లూరు మండల అధ్యక్షులు డి. రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ, కర్నూల్ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ముంతాజ్ బేగం, సింగిల్విండో మాజీ ఛైర్మన్ ఎన్ వి రామకృష్ణ, తడకనపల్లె సర్పంచ్ సహారాబి,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



సర్పంచి ఆకెపోగు జయన్న ఆధ్వర్యంలో నిరసన

**కర్నూలు క్రైమ్ :** ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేయడం సిగ్గుచేటని కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకెపోగు జయన్న, టిడిపి కోడుమూరు నియోజకవర్గ యువ నాయకులు బొగ్గుల దస్తగిరి, టిడిపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో గూడూరు కొత్త బస్టాండు సర్కిల్లో నిరసనతెలిపారు.

**సి బెళగల్ :** జగన్ కుట్ర రాజకీయాలకు బెదిరేది లేదని టీడీపీ నాయకులు కన్వీనర్ గోవింద్ గౌడ్, మాజీ కన్వీనర్ పాండురంగన్న గౌడ్, ముస్లిం మైనారిటీ నాయకులు దూద్ వలి, అడివప్ప, చిన్న మునెప్ప, తదితరులు పాల్గొని అంబేద్కర్ సర్కిల్ లో బైఠాయించారు.

**తుగ్గలి:** తుగ్గలి లో టిడిపి నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. గుత్తి పత్తికొండ ప్రధాన రహదారిలో ధర్నా చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున, జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు ధర్నా చేస్తున్న నాయకులను ముందు జాగ్రత్తగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**వెల్దుర్తి :**వెల్దుర్తి పాత బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి టిడిపి నాయకులు నిరసన తెలిపారు.

**కోడుమూరు:** ధర్నా చేస్తున్న టిడిపి కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శాంతి భద్రతలకు విఘతాం జరగకుండా వారిని ముందస్తు చర్యగా కోడుమూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**గూడూరు:** చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు బందు , ధర్నా నిర్వహించారు.

కల్లూరు చెన్నమ్మ సర్కిల్లో మానవహారం, నిరసన

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షులు సతీష్, వేదికపై తిరుపతయ్య

## కేంద్రం బీమారంగంలో అనవసర చొరబాటు

**జాతీయ అధ్యక్షులు సతీష్, జాయింట్ డైరెక్టర్ తిరుపతయ్య**

**ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్**

అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం ఉద్యోగులకు ట్రేడ్ యూనియన్ ఒక రోజు శిక్షణ తరగతులు జోనల్ వర్కింగ్ సభ్యులు సునయ కుమార్,సంయుక్త కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ సమావేశ భవనంలో నిర్వహించారు.జాతీయ అధ్యక్షులు సతీష్,దక్షిణాది రాష్ట్రాల జోనల్ జాయింట్ డైరెక్టర్ తిరుపతయ్య హాజరయ్యారు. జాతీయ అధ్యక్షులు సతీష్, జోనల్ జాయింట్ డైరెక్టర్ తిరుపతయ్య, లు విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో కడప, అనంతపురం జిల్లా సిబ్బందికి శిక్షణ తరగతులు పూర్తి అయ్యాయని, ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లా సిబ్బందికి సంస్థ స్థితి గతులు, మారుతున్న నిబంధనలు, ఉద్యోగుల బాధ్యత , ఇన్సూరెన్స్ రంగ బలోపేతం పలు రకాల విషయాలపై ఈ తరగతుల్లో వివరించామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనవసర చొరబాటు వల్ల నష్టాలు కూడా వస్తున్నాయని, స్వయం ప్రతిపత్తి కలిగిన ఎల్ఐసికి కేంద్ర ప్రభుత్వ సొంత నిర్ణయాల వల్ల ప్రజాధనం వృధా అయ్యే విధానాలు అమలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకోసం దాదాపు రూ.21 వేల కోట్లు ప్రభుత్వానికి వివిధ రంగాల అభివృద్ధికోసం పెట్టుబడిగా పెట్టారన్నారు. జోనల్ నాయకులు రఘునాథరెడ్డి రెడ్డి, అక్బర్ బాషా, విజయ్ కుమార్, రాజు, అయ్యవారి రెడ్డి, సునియకుమార్ పాల్గొన్నారు.

# పల్లె బతుకుల ముఖచిత్రం 'కలుంకూరి గుట్ట' కథలు

**ప్రముఖ కవి హెచ్‌ఆర్‌కె**
**మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కారం-2022 అందుకున్న కెవి మేఘనాథరెడ్డి**
**సభలో "ది గ్లోబల్ ఫీట్" ఆవిష్కరణ**

**ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్**

గ్రామీణ జీవన సౌందర్యం, భాషా సంస్కృతులకు అద్దం పట్టడమే కాకుండా పల్లెబతుకుల ముఖచిత్రంగా కలుంకూరి గుట్ట కథలున్నాయని ప్రముఖకవి హెచ్‌ఆర్‌కె అన్నారు. నగరంలోని టిజీవి కళాక్షేత్రంలో శనివారం మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కార సభ జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన కెవి మేఘనాథరెడ్డి రాసిన కథల సంపుటి కలుంకూరి గుట్ట కథలకు పురస్కారం వచ్చింది. పురస్కారాన్ని కెవి మేఘనాథరెడ్డికి కవి హెచ్‌ఆర్‌కె అందించారు. అవార్డు కమిటి అధ్యక్షులు కెంగార మోహన్ సభాధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ కథలన్నీ సీమ సంస్కృతికి అద్దం పడతాయన్నారు. ఒక మానవీయ కోణాన్ని ఆవిష్కరించాయన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన కేంద్రసాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు మాట్లాడుతూ మేఘనాథరెడ్డి కథలన్నీ వాస్తవ జీవితానికి ప్రతిబింబాలను మనం ఆ పాత్రల్లో ఇమిడిపోయిన భ్రాంతి కలుగుతుందన్నారు. మనిషి లోతుల్లోకి వెళ్ళి రాసిన కథలుగా కలుంకూరి గుట్ట కథలున్నాయన్నారు. అనంతపురం విరసం ప్రధానకార్యదర్శి'అక్షరమాలి" కొత్తపల్లి సురేష్ మాట్లాడుతూ రాయలసీమ సాహిత్యంలోనే కాదు కథాసాహిత్యంలోనే ఈ కథలు విశిష్టమైన కథలన్నారు. సాహితీస్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ కవిగా కథకుడుగా మహేశ్వరయ్య వర్తమాన సమాజం గుర్తించుకునే కవిత్వం రాశాడన్నారు. అతని జ్ఞాపకార్థం ఈ పురస్కారాన్ని మున్ముందు కూడా కొనసాగిస్తామన్నారు. సభలో మహేశ్వరయ్య కవితల్ని కథల్ని కవులు జి.వెంకటకృష్ణ, డాక్టర్ మల్లెపోగు వెంకటలక్ష్మమ్మ పరిచయం చేశారు. సభలో కెంగార మోహన్ మూలరచన విన్యాసం ఆంగ్లానువాదం గ్లోబల్ ఫీట్‌ను ఆవిష్కరించారు. సభలో మహేశ్వరయ్య స్మారక సాహిత్య పుఫస్కారం-2022ను ఐదువేల నగదును, జ్ఞాపికను, సన్మానపత్రాన్నీ మేఘనాథ్ రెడ్డి అందుకున్నారు. అతిథులను వక్తలను సాహితీస్రవంతి నాయకులు ఆవులచక్రపాణి యాధవ్ , విజయులు తనగల, డి.అయ్యన్నలు జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సభలో కవులు పాణీ, మారుతీపౌరోహితం, జివి సారథి, సయ్యద్ జహీర్ అహ్మద్, నాగేశ్వరాచారి, చౌశా, టి.వెంకటేష్, ఇనాయతుల్లా, ఎవి రెడ్డి, ప్రచారకార్యదర్శి పఠాన్ సుల్తాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు మహేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కెవి మేఘనాథరెడ్డిని మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కారం-2022ను అందజేస్తున్న హెచ్‌ఆర్‌కె, కెంగారమోహన్, జంధ్యాల రఘుబాబు, తదితరులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

## అవినీతి చక్రవర్తి బాబుకు శిక్ష తప్పదు

**- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

అవినీతి చక్రవర్తి చంద్రబాబు నాయుడుకు శిక్ష తప్పదని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ డబ్బులు ఏ విధంగా దోచుకోవాలని కుట్రలో భాగంగా సీమెన్ కంపెనీ ద్వారా రూ.371 కోట్లు ముడుపులుగా తీసుకున్నారని తెలిపారు. మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ.3700 కోట్లు కాగా ప్రభుత్వ వాటా 10 శాతం, సీమెన్ కంపెనీ వాటా 90 శాతం అన్నారు. ఇందులో ప్రభుత్వ జిఒ ఒక తీరుగా ఎంఒయు జిఒ మరో విధంగా ఉందని తెలిపారు. హవాల ద్వారా బయటి దేశాలకు పంపించి అక్కడి నుంచి సెల్ కంపెనీలకు పంపించి వైట్‌గా మార్చుకొని ముడుపులు తీసుకున్నారని చెప్పారు. దేశంలో అధికార, ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడిన వారిలో చంద్రబాబు అగ్రగణ్యుడని ఎద్దేవా చేశారు. అవినీతిపై సిఐడి, జిఎస్‌టి, ఐటి అధికారుల పూర్తి విచారణ అనంతరం చంద్రబాబును అరెస్టు చేశారని తెలిపారు. టిడిపి, ప్రతి పక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఇందులో వైసిపి ప్రభుత్వ ప్రమేయం లేదని తెలిపారు. కోర్టుల్లో కూడా శిక్ష తప్పదని చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, మాజీ ఛైర్మన్ బుట్టా రంగయ్య, కౌన్సిలర్లు బోయ బజారి, వహీద్ పాల్గొన్నారు.

## చైతన్యంతో పోరాటాలు చేయాలి

**- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘు వర్మ**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘువర్మ

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఉపాధ్యాయులు చైతన్యవంతులై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజులపాటు ఉద్యమ అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నారు. శనివారం మొదటి రోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యారంగంపై కక్ష కట్టినట్లు ఉపాధ్యాయులపై తీవ్రమైన అణిచివేత నిర్బంధ విధానాలను ప్రభుత్వం ప్రయోగిస్తోందని విమర్శించారు. దీనిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని సూచించారు. పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి, రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల తరగతులను బోధించారు. 'ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వుల అవగాహన' అనే అంశంపై ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు షేక్ జిలాని వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.శ్యామసుందర్ రెడ్డి, టి.త్రినాథ, కె.అశోక్ కుమార్, కె.నాగ సోమేశ్వరమ్మ, రాష్ట్ర కార్యదర్శులు డి.సరస్వతి, ఎన్.రవికుమార్, బి.రఘుబాబు, సయ్యద్ చాంద్ బాష పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం.రంగన్న ప్రధాన కార్యదర్శి బి. నాగరాజు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# బిజెపిని ఓడించడమే లక్ష్యం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

బిజెపిని ఓడించడమే లక్ష్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు తెలిపారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సి.హనుమంతు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు గోవిందు మాట్లాడారు. ప్రజా ఉద్యమాల ద్వారా కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని కోరారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారిని చైతన్య పరచడానికి అక్టోబర్ 21 నుంచి మూడు బస్సు జాతాలు జరుగుతాయని తెలిపారు. అందులో భాగంగానే అక్టోబర్ 21న ఆదోని నుంచి బస్సు యాత్ర ప్రారంభమై రాయలసీమ జిల్లాల్లో పర్యటిస్తుందని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామాంజనేయులు

నవంబర్ 7న విజయవాడలో జరిగే బహిరంగ సభను ప్రజలందరూ జయప్రదం చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపజాతాల ద్వారా ప్రచారం చేపట్టి స్థానిక సమస్యలపై ప్రజలను చైతన్య పరుస్తారని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోనూ సభలు, సమావేశాలు నిర్వహిస్తారని చెప్పారు. సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య, సురేష్, కృష్ణ, లక్ష్మన్న, రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న నాయకులు

## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

**ప్రజాశక్తి - ఆదోని**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించారు. శనివారం ఆదోనిలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు ఆదోని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పద్మావతి, నూర్ అహ్మద్, ఆదిమూర్తిని రాష్ట్ర నాయకులు లోక్య నాయక్ అధ్యక్షతన సన్మానించారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒ-2 శ్రీనివాసులు, ఎస్‌టియు సీనియర్ నాయకులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శివన్న, ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. అంకిత భావంతో, నిబద్ధతతో పని చేసిన వారి సేవలను కొనియాడారు. ఎస్‌టియు నాయకులు వెంకోబ, గోపాల్, వీరచంద్ర యాదవ్, మహదేవప్ప, సుంకన్న, ప్రహ్లాద, సత్య, రామాంజి, ప్రసాద్, రాజా సతీష్, అంజి, రామ్మోహన్ రెడ్డి, ఈరప్ప, ఈరన్న గౌడ్, వీరేష్, భీమరాజు, జంబులయ్య పాల్గొన్నారు..

## టిటిడి బోర్డు సభ్యులు సీతారామిరెడ్డికి సన్మానం

**ప్రజాశక్తి - మంత్రాలయం**

టిటిడి బోర్డు సభ్యులుగా ఎన్నికైన వైసిపి నాయకులు, ఎమ్మిగనూర్ ఆర్‌టిసి డిపో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై.సీతారామిరెడ్డికి సన్మానాలు కొనసాగుతున్నాయి. శనివారం శ్రీశైల ట్రస్టు బోర్డు సభ్యులు జంగం సుజాత శంకర్, ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు రేణుకమ్మ, జగదీష్ స్వామి ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో ఆయనను కలిసి శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. బసవరాజు స్వామి, వీరభద్రస్వామి, మల్లేష్ స్వామి, చంద్ర స్వామి, వీరేష్ స్వామి, చిన్న శంకర్ స్వామి పాల్గొన్నారు.

సీతారామిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## రాఘవేంద్రుని సన్నిధిలో హైకోర్టు జడ్జి సుజాత

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని హైకోర్టు జడ్జి సుజాత శనివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.

పూజలు నిర్వహిస్తున్న జడ్జి సుజాత

# అందరికీ సంక్షేమ పథకాలు

**- వైసిపి రాష్ట్ర యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి**

**ప్రజాశక్తి -పెద్దకడబూరు**

రాష్ట్రంలో వైసిపి హయాంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కల్లుకుంట గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రదీప్‌రెడ్డి గ్రామంలో ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలపై ప్రతి కుటుంబానికీ వెళ్లి వివరించారు. వచ్చే 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తే ప్రతి కాలనీకీ సిసి రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. రామ్మోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, సర్పంచి ఇస్మాయిల్, మాజీ సర్పంచి, సత్యనారాయణ, బాలముని, డీలర్ నర్సింగప్ప, కటిక మహ్మద్, విజయ్ కుమార్, షేర్‌ఖాన్, అమీర్ ఖాన్ పాల్గొన్నారు.

ప్రదీప్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

**సమస్యలు పరిష్కరించాలి**

**- సిపిఎం వినతి**

మండలంలోని కల్లుకుంట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, ఉప్పర శ్రీనివాసులు కోరారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'కు హాజరైన ప్రదీప్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ... తాగునీటి పైపులైన్‌ను ఎల్ఎల్‌సికి అనుసంధానం చేయాలని తెలిపారు. ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఊరికి దగ్గరలో జగనన్న కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రదీప్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

## బాబు అరెస్టు అప్రజాస్వామికం..

**- ఆర్‌సిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి**

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికమని ఆర్‌సిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎసి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్ల రాజకీయాల్లో ఉండి రెండు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత చంద్రబాబు నాయుడుకు ఉందని తెలిపారు. అలాంటి నాయకుని అరెస్టు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి 14 కేసుల్లో నిందితునిగా ఉంటూ నేటికీ కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని గుర్తించుకోవాలని పేర్కొన్నారు. చంద్రబాబును నేరుగా ఎదుర్కోలేక రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందన్న అక్కసుతోనే అరెస్టు చేసేందుకు సిఐడిని పావుగా వాడి కుట్ర పన్నుతోందని విమర్శించారు. రాష్ట్రంలో కనీసం నోరు విప్పే పరిస్థితి లేదని తెలిపారు. జగన్ అరాచక పాలనను అంతమొందించేందుకు చంద్రబాబు నడుం బిగించారని చెప్పారు. ప్రజల్లో టిడిపికి ఆదరణ పెరుగుతుందనే అక్కసుతోనే అక్రమంగా కేసులు పెట్టి అరెస్టుకు పూనుకున్నారని విమర్శించారు.

**IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, DHONE**
**I.A.NO.1005/2022 IN O.S.NO.257/2019**

Kothakuruva Gopal. ...Petitioner/Plaintiff

-V/s-

K.Garamidde Loknath Since died
Rep by his L.Rs
K.G.Govindamma & Others. ...Respondents/Defendants

**NOTICE TO RESPONDENTS No.4 and No.6**

**Respondent No. (4)**
Venkata Ramanamma,
D/o Late K.Garamidde Loknath,
W/o Rajasekhar,
R/o Lankayapalli (V),
Tuggali (M), Kurnool (Dist).

**Respondent No. (6)**
K.Mahalakshmi,
D/o Late K.Garamidde Loknath,
W/o Parasuramudu,
R/o Salkapuram (V),
Kallur (M), Kurnool (Dist).

పై అర్జీలో అర్జీదారుడు/ వాది పై కేసు నందు ప్రతివాది కె.గారమిద్దె లోకనాథ్ మరణించినందున ఆయన వారసులుగా చేర్చుటకు గాను జరిగిన ఆలస్యమును మన్నించమని కోరియున్నారు. కావున మీ హాజరుకై తేది 12-09-2023 ఉదయం గం॥10.30 ని॥లకు పై తెలిపిన కోర్టువారి ఎదుటక మీరు స్వయంగా కానీ, వకీలుద్వారా గాని తప్పక హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలయును. లేని ఎడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

**వాయిదా తేది : 12-09-2023**

**Kanala Mahesh,**
Advocate for Petitioner/Plaintiff
Dhone, Nandyal Dist.
Cell : 9441656595

# బాబు అరెస్టు కక్ష సాధింపే

**- జగన్మోహన్ రెడ్డి అక్రమ పరిపాలనలో అంతా అరాచకమే...**

**- రానున్నది టిడిపి ప్రభుత్వం**

**- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు ముమ్మాటికి జగన్ కక్ష సాధింపు చర్యలే అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. శనివారం చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా నల్ల చొక్కాలను ధరించి స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో నిరసన చేపట్టారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలూ లేకుండా చంద్రబాబును ఏ చట్టం ప్రకారం అరెస్టు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. డిజైన్ టెక్ సంస్థ ఒప్పందం ప్రకారం అన్ని వస్తువులూ టెక్నాలజీ స్టాఫ్ వేర్‌తో సహా ఇచ్చిందని తెలిపారు. అన్ని సరి చూసుకొని 2020లో వైసిపి హయాంలోని డిజైన్ టెక్ సంస్థకు అభినందన పత్రం ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గుజరాత్‌తో సహా అనేక రాష్ట్రాలు చేసుకున్న ఈ ఒప్పందం ఏ విధంగా తప్పవుతుందనే విషయాన్ని జగన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎలాంటి కుంభకోణమూ లేదనడానికి అందులో శిక్షణ తీసుకున్న 2.13 లక్షల మంది విద్యార్థులే ప్రత్యక్ష సాక్ష్యులని తెలిపారు. ఇందులో 72 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, దీనిని కుంభకోణమని ఏ విధంగా అంటారని స్వయంగా హైకోర్టు చెప్పి జగన్ రెడ్డికి మొట్టికాయలు వేసిన విషయం మరచినట్లు ఉన్నారని చెప్పారు. జగన్ రెడ్డి 16 నెలలు జైలులో ఉన్నారని, చంద్రబాబును 16 నిమిషాలైనా జైలులో పెట్టాలన్నదే జగన్ జీవిత లక్ష్యంగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఎఫ్ఐఆర్ కాపీలో ఎలాంటి కారణాలూ లేవని, ఇది ప్రభుత్వ అణచివేత ధోరణి అని విమర్శించారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్‌స్వామి, పూజారి వ్యాసరాజ్ స్వామి, బీసీ సెల్ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, అశోక్ రెడ్డి, విజయరామరెడ్డి, ఎల్లారెడ్డి, పవన్ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, చావిడి వెంకటేష్, గోపాల్ రెడ్డి, ఏబు, చిలకలడోన హనుమంతు, అబ్దుల్, పవన్ రెడ్డి, తిక్క స్వామి గౌడ్, సూగూరు నాగేష్, బాల్కనీ నరసింహులు, తిమ్మాపురం కేశవ, చౌటుపల్లి శివరాముడు, దబ్బల రోగప్ప పాల్గొన్నారు. **ఆదోని**లోని ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి భీమాస్ సర్కిల్, రోషన్ లాడ్జి మీదుగా టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. నాయకులు బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, రంగస్వామి నాయుడు, వీరేష్, మల్లి, బాలాజీ, రామస్వామి, స్వామినాథ, బసవ, మహిళ కార్యకర్తలు సాధికా బేగం, శ్రీదేవి, అంజు, నందమూరి అభిమానులు సజ్జాద్, వెంకీ, వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మను హౌస్ అరెస్టు చేయడంతో ఇంటి నుంచే నిరసన చేపట్టారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, సాధిక్ వలీ, పెద్దతుంబలం శ్రీనివాస్, నరసప్ప, బాబురావు, బాలజీ, నరసింహ, నాగేంద్ర పాల్గొన్నారు. అలాగే బాబు అరెస్టుకు నిరసనగా ఊరేగింపు చేపట్టారు. సూరం భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్ పాల్గొన్నారు. **హాలహర్వి** మండలంలోని బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కన్వీనర్ సుధాకర్, పాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, హాలహర్వి సర్పంచి మల్లికార్జున పాల్గొన్నారు. **చిప్పగిరి** బస్టాండ్ సర్కిల్‌లో టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ మాట్లాడుతూ... పరిపాలన దక్షతలో చంద్రబాబుకు ఎవరూ సాటి రారన్నారు. అలాంటి అనుభవం ఉన్న వ్యక్తిని ఏవో కుంటి సాకులు చూపుతూ అక్రమ అరెస్టులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి నెలకొనడంతో చంద్రబాబు, లోకేష్ సభలకు స్వచ్ఛందంగా ప్రజలు వస్తున్నారని, చూసి ఓర్వలేక ప్రభుత్వం అడుగడుగున ఆటంకాలు సృష్టిస్తోందని తెలిపారు. ఎంపిటిసి రజిని, సర్పంచులు పురుషోత్తం, సురేష్, టిడిపి మాజీ కన్వీనర్ కిష్టప్ప, తిమ్మయ్య, హంపయ్య, భాస్కర్, అమరేష్, సతీష్, సోమశేఖర్ నాయుడు, చంద్ర, హరినాథ్, రామాంజిని, నరసింహులు పాల్గొన్నారు. **ఆదోని(రూరల్)**లో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు సయ్యద్ అప్సర్ బాష విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు 'భవిష్యత్తుకు గ్యారెంటీ' ద్వారా ప్రజల్లో ధైర్యాన్ని నింపుతున్నారరని తెలిపారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక జగన్ ప్రభుత్వం కుట్రపన్ని అక్రమంగా అరెస్టు చేసిందని చేసిందని విమర్శించారు. **ఎమ్మిగనూరు**లోని సోమప్ప సర్కిల్‌లో నిరసన చేపట్టారు. టిడిపి నాయకులు వైపిఎం కొండయ్య చౌదరి, కలీముల్లా, రంగస్వామి గౌడ్, సుందర్ రాజు, రామదాస్ గౌడ్, రామకృష్ణ మాట్లాడారు. టిడిపి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి అక్రమ అరెస్టు దారుణమని తెలిపారు. **ఎమ్మిగనూరు (రూరల్)** పట్టణ పురవీధుల గుండా కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ర్యాలీ చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డ్ జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, టిడిపి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ కురువ సాధికారిక కమిటీ సభ్యులు, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, ఆత్మ మండల మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి నందవరం మండల నాయకులు ముగతి వీరారెడ్డి, టిడిపి ఎమ్మిగనూరు మండల నాయకులు పార్లపల్లి పాపారాయుడు, లక్ష్మన్న, మాచుమాను దొడ్డి శ్రీనివాసులు, కె.తిమ్మాపురం గ్రామ నాయకులు ఉప్పర వీరేష్, బిటి.చిన్న హనుమంతు, బోయ రంగన్న, గుడికల్ కోలంట్ల నాగరాజు, కోలంట్ల వెంకటేష్, టిడిపి ముస్లిం మైనార్టీ పట్టణ నాయకులు కెఎండి.అబ్దుల్ జబ్బార్, మదిరే పీర్ బాష, గోరా బాష, మహబూబ్ బాష, ఆఫ్ఘాన్ వలీబాష, టిడిపి ఎస్సీ సెల్ పట్టణ నాయకులు దర్జీ మోషన్న, సప్లయర్స్ బంగారప్ప, జగతాప్ జైపాల్, పందికోన సురేష్, కోట్ల యువసేన సభ్యులు హనుమంతు, కర్ణ, చిన్న పాల్గొన్నారు. **నందవరం** బస్టాండ్ వద్ద 'సిఎం డౌన్ డౌన్' అంటూ నిరసన చేపట్టారు. టిడిపి నాయకులు గురురాజ్ దేశాయి, పుష్పావతమ్మ, చిన్న రాముడు, శ్రీనివాస్ రెడ్డి, రామన్న గౌడ్, దావీద్, మస్తాన్, షరీఫ్, రాఘవ రెడ్డి, ఎజఖేల్, సాధిక్, శివ, దానియేలు, బడేసాబ్, ఈరన్న, హాలహర్వి నాగరాజు పాల్గొన్నారు. అనంతరం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయి మాట్లాడారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు సిగ్గుచేటన్నారు. ఇలాగే వ్యవహరిస్తే జగన్‌ను రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా జైలులో ఉంచేందుకు ఓటును వినియోగిస్తారని అన్నారు. **గోనెగండ్ల**లోని ఎమ్మిగనూరు, కర్నూలు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. టిడిపి నాయకులు, మాజీ సర్పంచి రహమతుల్లా, ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళ బడేసాబ్, కృష్ణమ నాయుడు, శ్రీధర్ నాయుడు, రమేష్ నాయుడు, కులుమాల కురువ రాముడు, చాంద్, బసవరాజు స్వామి, గాజులదిన్నె ప్రభాకర్, అచ్చుగట్ల ఫక్రుద్దీన్, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, భారతం రహమతుల్లా పాల్గొన్నారు. అలాగే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గ్రూపునకు చెందిన టిడిపి నాయకులు పెద్దనేలటూరు పరమేశ్వర రెడ్డి, టి.ప్రభాకర్ నాయుడు, మాజీ సర్పంచి రంగముని, అగ్రహారం పార్వతమ్మ, ఎస్‌బి.యూనుస్, రంగూన్ బాష, దరగలమాబు, బాబు నాయుడు, అక్బర్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి బస్టాండ్ నుంచి సొంత మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. **కోసిగి** తేరుబజార్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కా రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు జ్ఞానేష్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. నల్లజెండాలతో బయల్దేరి నిరసన చేపట్టారు. టిడిపి నాయకులు అయ్యన్న, వక్రాని వెంకటేశ్వర్లు, భరద్వాజ్ శెట్టి, కొండగేని వీరారెడ్డి, నాడిగేని మహాదేవ, పంపాపతి, కృష్ణారెడ్డి, డీలర్ నరసన్న, ఖలందర్ పాల్గొన్నారు. **పెద్దకడబూరు** ఎస్సీ కాలనీ నుంచి బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, బాబురావు, బసలదొడ్డి ఈరన్న, మల్లికార్జున, కోడిగుడ్లు ఏసేపు, దశరథ రాముడు, దాసప్పరెడ్డి, భీమరాయ్, మల్దకల్ సత్తన్న, రాజారెడ్డి, బొగ్గుల నరసన్న, తలారి అంజి పాల్గొన్నారు. **కౌతాళం**లో నిరసనలు చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నీలకంఠారెడ్డి, నరసింహ మూర్తి, సతీష్ నాయుడు, రామలింగ, కార్తికి చంద్ర పాల్గొన్నారు. అలాగే టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి తనయుడు దివాకర్ రెడ్డి, చెన్న బసప్ప ఆధ్వర్యంలో వేర్వేగా నిరసన చేపట్టారు. అడివప్ప గౌడ్, టిప్పు సుల్తాన్, దొడ్డనగౌడ్, రమేష్ గౌడ్, రహిమాన్ పాల్గొన్నారు. **ఆస్పరి**లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఎంపిటిసిలు నరసప్ప, రహింతుల్లా, టిడిపి నాయకులు తిమ్మన్న, శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర, సతీష్ కుమార్, యుగంధర్, గోపాల్, వీరేష్, వెంకటేష్ పాల్గొన్నారు. **దేవనకొండ**లో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు నిరసన చేపట్టారు. దేవనకొండ బస్టాండ్ వద్ద కర్నూలు, పత్తికొండ రహదారిపై ఆందోళన నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, నాయకులు ఉచ్చీరప్ప, మాలిక్ బాష, బడిగింజల రంగన్న, మల్లికార్జున గౌడ్, వెంకట స్వామి గౌడ్, రామారావు నాయుడు, బండ్లయ్య, గిడ్డయ్య, రాజగోపాల్ గౌడ్, టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు పెద్దయ్య, రాజా సాబ్ పాల్గొన్నారు. **హోళగుంద**లో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. **ఆలూరు** అంబేద్కర్ సర్కిల్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ అదేశాలమేరకు నిరసన చేపట్టారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వ్యాపార దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి నిరసన తెలిపారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం ప్రసాద్, నాయకులు సి.నారాయణరెడ్డి, వైకుంఠం జ్యోతి, అశోక్, భాస్కర్, నరసప్ప, కొమ్ము రామాంజినేయులు, నారాయణ పాల్గొన్నారు.

కౌతాళంలో నిరసన చేపట్టిన నాయకులు

మంత్రాలయంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ఆదోనిలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉమాపతి నాయుడు

చిప్పగిరిలో నిరసన చేపట్టిన నాయకులు

ఎమ్మిగనూరులో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నందవరంలో మాట్లాడుతున్న నాయకులు

ఆలూరులో నిరసన చేపడుతున్న నాయకులు

కోసిగిలో నిరసన చేపడుతున్న నాయకులు

దేవనకొండలో నిరసన చేపడుతున్న నాయకులు

# చంద్రబాబు అరెస్టుపై నిరసనాగ్రహం

- జిల్లా వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో రాస్తారోకోలు, ధర్నాలు
- అర్ధరాత్రి నుండి టిడిపి నేతల నిర్బంధం
- పోలీస్ స్టేషన్లకు తరలింపు.. విడుదల

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఎన్‌టిఆర్ విగ్రహం ముందు ధర్నా చేస్తున్న నాయకులు

**ప్రజాశక్తి - విలేకరులు**

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడంపై పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడి అరెస్టు అనంతరం అర్ధరాత్రి నుండి మాజీ మంత్రి భూమా అఖిలప్రియను, మాజీ ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బిసి జనార్దన్ రెడ్డి, బిసిజయ నాగేశ్వర రెడ్డి, భూమా బ్రహ్మానంద రెడ్డి, బిటి నాయుడులను, ఉమ్మడి కర్నూలు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలను బండి ఆత్మకూరు, మహానంది పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. శనివారం ఉదయం వారిని విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలు నల్ల బ్యాడ్జీలతో రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.

**నంద్యాల కలెక్టరేట్ :** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అన్యాయం, అక్రమమని నంద్యాల ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శనివారం నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేవలం టిడిపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని సిఎం జగన్ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులపై దాడులు చేయడం, తప్పుడు కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. దొంగల్లా వచ్చి పోలీసులు అరెస్ట్ చేయడం ఏమిటని నిలదీశారు. పోలీసులు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తున్నారని, రానున్న రోజుల్లో వాళ్ల తప్పక మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబును గెలిపించు కోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, అనుబంధ సంఘాల నాయకులు , కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాదరణ చూసి ఓర్వలేకే అక్రమ కేసులు :** చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి ఫరూక్, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ ఆరోపించారు. నంద్యాల పట్టణంలోని ఖలీల్ టాకీస్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నంద్యాలలో బాబు సభ సక్సెస్ అయిందని, దీన్ని చూసి ఓర్వలేకనే చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. ఇప్పటికైనా ప్రజలు, మేధావులు ఆలోచించి జగన్ లాంటి వ్యక్తికి ఓట్లు వేయకూడదని, బాబు లాంటి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నాయకులు పాల్గొన్నారు.

**బనగానపల్లె :** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్ల కండువాలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు బీసీ రామనాథ్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్, జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మండల కార్యదర్శి ఖాదర్ బాషా, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అన్వర్ సాహెబ్, అల్తాఫ్ హుస్సేన్ , టిప్ టాప్ కలాం, జెడ్ కృష్ణారెడ్డి, లాయర్ నాగేంద్ర రెడ్డి, షేక్షావలి, (మిగతా 6వ పేజీలో..)

# టిడిపి అధినేత అరెస్టు అప్రజాస్వామికం

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

**ప్రజాశక్తి - నంద్యాల**

నంద్యాలలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బస చేసిన ప్రాంతానికి వందలాది మంది పోలీసులు తెల్లవారుజామున వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తూ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, తీవ్రంగా ఖండిస్తున్నామనిసిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ అన్నారు. శనివారం నంద్యాలలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీమెన్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నడిచే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద జమ కావాల్సిన నిధుల అవకతవకలపై విచారణ జరిపించిన తర్వాత చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా కనీసం ఎఫ్ఐఆర్ కూడా చూపించకుండా భయభ్రాంతులను గురి చేస్తూ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులు దీన్ని ఖండించాలని కోరుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను కూడా గృహ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేస్తూ స్టేషన్లో ఉంచడం దారుణమన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విడుదల చేసి వచ్చిన ఆరోపణలపైన విచారణ జరిపించాలని జిల్లా కమిటీగా కోరుతున్నామన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, కార్యదర్శి వర్గ సభ్యులు డి.లక్ష్మణ్, వెంకట లింగం, నాయకులు శివ, ఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అప్రజా స్వామికంగా అరెస్ట్ చేయడాన్ని సిపిఎం ఖండిస్తోందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ అన్నారు. విలేకరులతో వారు మాట్లాడుతూ ఎటు వంటి ఆధారాలు లేకుండా కనీసం ఎఫ్ఐఆర్ చూపించకుండా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. సిపిఎం పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, ఎస్. స్వాములు,సద్దాం హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీశైలం ప్రాజెక్టు :** మాజీ సిఎం చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని సిపిఎం నాయకులు ఖండించారు. స్థానిక సుండిపెంట సిపిఎం కార్యాలయంలో శాఖ కార్యదర్శి యం మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న, పార్టీ మండల నాయకులు నాగసైదయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు దర్శనం నాగరాజు మాట్లాడారు. నాయకులు నాగవెంకటేశ, మల్లి, పౌలయ్య, గాలయ్య, ప్రభా కర్, నాగేశ్వర రావు, రంగస్వామి, గంగులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు చర్చనీయాంశం

**ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి కర్నూలు**

నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శనివారం ఉదయం సిఐడి పోలీసులు అరెస్టు చేయడం చర్చనీయాంశమైంది. ఈ నెల 7న ఆయన అనంతపురం జిల్లా పర్యటన ముగించుకుని నంద్యాల జిల్లా ప్యాపిలి మీదుగా బనగానపల్లెలో రాత్రి బస చేశారు. 8న ఉదయం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ముగించుకుని సాయంత్రం నంద్యాల బహిరంగ సభలో పాల్గొన్నారు. బహిరంగ సభ ముగిశాక ఆయన నంద్యాల ఆర్‌కె.ఫంక్షన్ హాలులో బస చేశారు. అర్ధరాత్రి నుంచి ఆయనను అరెస్టు చేస్తారని పుకార్లు వచ్చాయి. టిడిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు ఆర్‌కె ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. 9న ఉదయం 6-45 గంటలకు చంద్రబాబును అరెస్టు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఆర్‌టిసి బస్సులు నిలిపివేయడం, దుకాణ సముదాయాలను మూయించి నిరసన తెలిపారు. ముఖ్య నాయకులను ఎక్కడికడక్కడ అరెస్టు చేయడంతో ఆర్‌టిసి బస్సులు యథావిధిగా తిరిగాయి. ఉమ్మడి జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్ష పార్టీలన్నీ చంద్రబాబు అరెస్టును ఖండించాయి.

ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు చెల్లించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో ఆయన పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు రోజులపాటు ఒక మోస్తరు వర్షం కురిసింది. ఎండుతున్న పంటలకు కొంత ఉపశమనం కలిగినప్పటికీ ఖరీఫ్‌ను పూర్తి స్థాయిలో గట్టెకించే స్థాయిలో వర్షం కురవలేదు. ప్రధాన ప్రాజెక్టులు తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టులలో నీటిమట్టాలు పెద్దగా పెరగలేదు. ఎస్‌ఐ సెలక్షన్ల దేహదారుఢ్య పరీక్షలు వర్షం కారణంగా రెండురోజుల పాటు వాయిదా పడ్డాయి. మూడోరోజు తిరిగి యథావిధిగా కొనసాగాయి. అధిక ధరలు, విద్యుత్ భారాలు తగ్గించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్యంలో కలెక్టరేట్ల ఎదుట నిరసన తెలిపారు. అంతకు ముందు వరుసగా రెండు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మొదటి రోజు సంతకాల సేకరణ, రెండోరోజు సచివాలయాల వద్ద నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఆ తరువాత కలెక్టరేట్‌తో పాటు అన్ని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేసి వినతిపత్రాలు సమర్పించారు. గత రెండు నెలల పాటు ఆకాశాన్నంటిన టమాట ధర ఈ వారంలో పూర్తిగా పతనమైంది. కర్నూలు, పత్తికొండ, నంద్యాల జిల్లా ప్యాపిలి టమోటా మార్కెట్‌లో 25 కిలోల బాక్సు రూ.50 పలకడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. టమాటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఆచరణకు నోచుకోలేదని రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

ఆదోనిలో ఒక పోలీస్‌కానిస్టేబుల్, కర్నూలులో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్యలు చేసుకోవడం చర్చనీయాంశమైంది. అధికారుల వేధింపులా లేక ఆర్థిక ఇబ్బందులా అనేది అధికారులు తేల్చని పరిస్థితి ఉంది. ఏదేమైనా పోలీసు కుంటుంబాల్లో ఆందోళన మొదలైంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ యుటిఎఫ్ బహిష్కరించింది. జీతాలు రాకుంటే పండగలెలా చేసుకుంటారని ప్రశ్నించారు. హమాలీ కార్మికులకు సమగ్ర రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని వరుసగా నిరసనలు కొనసాగాయి. ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించారు.

# నిబద్ధతకు మారుపేరు హనుమంతు

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి
- ఎడిషన్ కేంద్రంలో సంతాప సభ

**ప్రజాశక్తి - కర్నూలు**

హనుమంతు చిత్రపటానికి నివాళ్లులర్పిస్తున్న సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ తదితరులు

ఇటీవల మృతి చెందిన ఆత్మకూరు డివిజన్ ఇన్‌ఛార్జీ హనుమంతు వృత్తి పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి తెలిపారు. శనివారం ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో హనుమంతు సంతాప సభ మిషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి ఎం.మంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. గౌస్‌దేశాయి మాట్లాడుతూ ప్రజాశక్తిలో విలేకరిగా, డివిజన్ ఇన్‌ఛార్జిగా, బాల్‌బాడ్మింటన్ క్రీడాకారుడుగా హనుమంతు శక్తివంచన లేకుండా పని చేశారన్నారు. ప్రజా తంత్ర ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రజాశక్తి ఆర్థికాభివృద్ధికి , ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. హనుమంతు మనమధ్య లేకపోయినా ఆయన ఆశయసాధనకు కృసి చేస్తామని చెప్పారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహ మాట్లాడుతూ పత్రిక ఇచ్చిన పిలుపులనందుకుని చక్కటి ఫలితాలు వచ్చే పని చేశారన్నారు. క్రీడా కారునిగా, ప్రజాశక్తి విలేకరిగా, బాల్‌బాడ్మింటన్ క్రీడాకారునిగా ఆయనకు వచ్చిన పరిచయాలను ప్రజాశక్తికి, ప్రజాతంత్ర ఉద్యమానికి ఉపయోగించారని చెప్పారు. వివాహం చేసుకోకుండా సమాజ సేవకు అంకితమైన వ్యక్తి హనుమంతు అని అన్నారు. ప్రజాశక్తి ఎడిషన్ ఇన్‌చార్చి పి.చంద్రయ్య మాట్లాడుతూ పాములపాడు మండలం లింగాల గ్రామంలో 1974 ఆగస్టు ఐదున పుట్టిన హనుమంతు బాల్‌బాడ్మింటన్ క్రీడాకారునిగా జాతీయస్థాయికి ఎదిగారన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 1997లో లింగాలలో సిపిఎం తరుపున వార్డు మెంబర్‌గా ఎన్నికైన ఆయనను ఉప సర్పంచిగా, గ్రామాభివృద్ధి కమిటీ నాయకునిగా లింగాలలో అనేక అభివృద్ధి కార్యక్రామాల్లో ముందున్నారని చెప్పారు. 2000 సంవత్సరంలో బషీర్‌బాగ్ ఉద్యమంలో ఆయన పాల్గొన్నారని తెలిపారు. ప్రజాశక్తి అప్పగించిన అనేక కార్యక్రమాలను విజయ వంతంగా ఫలితాలు వచ్చేలా కృషిచేసిన వ్యక్తి మనమధ్య లేకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి ఎం.రాజు, సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి ఎస్ఎడి బాష, అక్కౌంటెంట్ జయలక్ష్మీ, బుక్‌హౌజ్ ఇన్‌చార్జి మధు, కర్నూలు డివిజన్ ఇన్‌ఛార్జి ఎల్లాగౌడ్, మిషన్ సెక్షన్ జగదీశ్వర్‌గౌడ్, బాలు సుబ్బా రాయుడు, డిజైనర్ బి.రాము తదితరులు మాట్లాడారు. హనుమంతుతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ప్రజాశక్తి ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

## 10 కుటుంబాలు టిడిపి నుండి వైసిపిలో చేరిక

**ప్రజాశక్తి - బనగానపల్లె**

మండలంలోని చిన్నరాజు పాలెం తండా గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టిడిపిని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో వైసిపిలో శనివారం చేరారు. పార్టీలో చేరిన చిన్నరాజు పాలెం తండా బేరో బాలు నాయక్, రుప్లా గోవిందు నాయక్, గౌండ బాలు నాయక్, వెంకటేష్ నాయక్, రామేజి నాయక్, బారోజి నాయక్, క్రిష్ణా నాయక్, సుబ్బరాయుడు నాయక్, చంద్ర నాయక్‌లకు ఎమ్మెల్యే వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పార్టీలకు కులమతాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు తెలిపారు. వైసిపిలో చేరిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నల జనార్దన్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ నాయక్, రమేష్ నాయక్, సుబ్బ నాయక్, సోమ్లు నాయక్ మధు నాయక్, మిథ్యా నాయక్, సుబ్బరాయుడు, పసుపుల గ్రామ సర్పంచి మోహన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు పోషకాహారాన్ని తీసుకోవాలి

**ప్రజాశక్తి - రుద్రవరం :** గర్భిణులు, బాలింతలు పోషక విలువలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణి తెలిపారు. శనివారం మండలంలోని ఎల్లావత్తుల అంగనవాడీ సెంటర్ లో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే రైస్, దాల్, ఆయిల్, గుడ్లు ,పాలు, రాగి పిండి, అటుకులు, ఖర్జూర, బెల్లం, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ శాంతి, ఏఎన్ఎం రత్నమ్మ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు మనోజ, రమణమ్మ పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రావణి

# లబ్ధిదారులందరూ గృహాలు నిర్మించుకోవాలి

- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకుని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెసి రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని నూనెపల్లి హరిజనవాడ, విజయపురి కాలనీ, మూలసాగరం, షాదిక్ నగర్ తదితర ప్రాంతాల్లోని అర్హులైన 255 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకొని తన సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బొమ్మల సత్రం నుండి నూనెపల్లె వరకు రోడ్డుకిరువైపులా ఉన్న పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే పిల్లలందరినీ బాగా చదివించి పేదరికం నుండి బయట పడాలని కోరారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన నాడు-నేడు, అమ్మఒడి తదితర సంక్షేమ కార్యక్రమాల ఫలాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతోందని, కొత్త కొత్త పరిశ్రమలు కూడా జిల్లాలో నెలకొల్పడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని వివరించారు. నంద్యాల ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతర అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తోందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ చేయడంతో పాటు నివసించే కాలనీకి జగనన్న కాలనీ నామకరణం చేస్తున్నామన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పట్టాలను అందజేస్తున్న జెసి, ఎంపీ, ఎమ్మెల్యే, చైర్మన్ తదితరులు

# ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుంది

- ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అరిఫా భాను

**ప్రజాశక్తి - నంద్యాల**

ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం ఉంటుందని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ అరిఫాభాను అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ అవగాహన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రామకష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీనియర్ వైద్యులు డాక్టర్ జి సహదేవుడు, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అరిఫా బాను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ ఆరిఫా భాను మాట్లాడుతూ డోపమిన్ లాంటి హార్మోన్స్ లోపాల వల్ల ఆత్మహత్య లాంటి ఆలోచనలు కలిగే అవకాశం ఉందని, కావున స్నేహితులలో, బంధువులలో ఏకాంతంగా గడిపే వారిని, తమలో తాము కుమిలిపోయే వారిని గ్రహించి తగిన వైద్యం అందిస్తే నష్టం నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ గెలివి సహదేవుడు మాట్లాడుతూ ఏదైనా తమకు దక్కుతుందని దక్కనప్పుడు ఇలాంటి వాటికి పాల్పడుతుంటారని అన్నారు. పురాణ పురుషులు, చరిత్రకారులు, స్వతంత్ర సమరయోధులు, అంగవైకల్యం ఉండి కూడా ఎన్నో సాధించిన వారిని చూసి మనం స్ఫూర్తిని పొందాలి గాని ఆత్మహత్యకు పాల్పడకూడదని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, రామకృష్ణ విద్యా సంస్థల మేనేజర్ ప్రగతి రెడ్డి, సీనియర్ లెక్చరర్ శ్రావణి , మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా, రెడ్‌క్రాస్ డిఎఫ్‌ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అరిఫా భాను

# చంద్రబాబు అరెస్టు సరైందే.. : ఎంపీ, ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ పేరుతో రూ.318 కోట్లు ప్రజాధనాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దారి మళ్లించినట్లు ఐటీ శాఖ తేల్చి చెప్పిందని, బాబు అరెస్టు సరైందేనని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డిలు అన్నారు. శనివారం నంద్యాలలోని ఎమ్మెల్యే నివాసంలో శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి ఎంపీతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో నిప్పులా బతికానని చెప్పుకునే నిప్పు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ స్కీములో జరిగిన అవినీతిపై సమాధానం చెప్పాలన్నారు. రూ. 318 కోట్లు అవినీతికి పాల్పడినట్లు రుజువు అయినందుకే సిఐడి అధికారులు, పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. చంద్రబాబు బహిరంగ సభకు జనం రాలేదని, దీన్ని బట్టి చూస్తే ఆయన పైన ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని, ప్రజల్లో విశ్వాసం కోల్పోయారన్నారు. కనీసం నంద్యాల నియోజకవర్గానికి ఎవరిని నిలబెడుతున్నాడో కూడా ప్రకటించలేని పరిస్థితిలో చంద్రబాబు నాయుడు ఉన్నారని ఏద్దేవా చేశారు. బోలోరో బ్యాచ్‌ను దగ్గర ఉంచుకుని ఇతర పార్టీలపై బురద జల్లడం మానుకోవాలని హితవు పలికారు. ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి జరగలేదని ఎంతో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు మాట్లాడటం సరైంది కాదన్నారు. సమావేశంలో మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుజాత

## జాతీయ లోక్ అదాలత్‌లో 348 కేసులు పరిష్కారం

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 348 కేసులను పరిష్కరించినట్లు మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు పి.వాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సివిల్ జడ్జి సుజాత, జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రెహమాన్‌లు రెండు బెంచ్లను నిర్వహించారని తెలిపారు. రాజీయే రాజమార్గం అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌కు సహకరించిన న్యాయవాదులకు, పోలీస్ సిబ్బందికి వారు అభినందనలు తెలియజేశారు.

## 12న మండల స్థాయి ఎంపిక పోటీలు

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

పట్టణంలోని పాలసాగరం రోడ్డులో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 12న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎస్‌జిఎఫ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శోభ వివేకవతి, హెచ్‌ఎం మురళీధర్, పిడి బాబు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, వాలీబాల్, యోగ, బాల్ బ్యాడ్మింటన్ తదితర 9 క్రీడాంశాలలో అండర్ 14, 17 బాల బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలు కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయన్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులందరూ పాల్గొనవచ్చున్నారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని అడిషనల్ డిఎంహెచ్‌ఓ తనిఖీ

**ప్రజాశక్తి - రుద్రవరం :** రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డిఎంహెచ్‌ఓ శారద బాయి శనివారం తనిఖీ చేశారు. హెల్త్ ప్రోగ్రామ్స్ రిజిస్టర్లను, టివి, ఎలెసిడిసి, పలు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం గర్భిణులను పరీక్షించి ఆరోగ్య సలహాలను సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులను గుర్తించి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న లక్ష్మి గర్భిణులను పరిశీలించి ఎంపిపి కార్డను పరిశీలించారు. డెలివరీ కేసులను ఇంప్రూవ్మెంట్ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మృతి చెందిన గుండ్రెడ్డి పక్కిరెడ్డి

## తల్లి మృతిని తట్టుకోలేక కొడుకు మృతి

**ప్రజాశక్తి - పగిడ్యాల**

తల్లి మతి చెందిందని బాధను తట్టుకోలేక కొడుకు మృతి చెందిన సంఘటన మండలంలోని బీరవెల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుండ్రెడ్డి సుంకమ్మ (95) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందగా.. అంత్యక్రియలు ముగించుకొని ఇంటికొచ్చి ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు వారి ఊర్లకు వెళ్ళిపోయారు. తల్లి మృతి చెందిన బాధలో ఉన్న గుండ్రెడ్డి పక్కిరెడ్డి (70)కు బీపీ డౌన్ కావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కర్నూలు వైద్యశాలకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించడంతో 108 వాహనంలో కర్నూలుకి తరలించారు. కర్నూల్ వైద్యశాలకు తీసుకెళ్ళే లోపు అప్పటికే పక్కిరెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తల్లి దహన సంస్కారాలకు హాజరైన బంధువులు వారి ఇండ్లకు చేరకముందుకే సమాచారం అందడంతో తిరిగి పక్కిరెడ్డి దాన సంస్కారాలకు హాజరయ్యారు. దీంతో పక్కిరెడ్డి కుటుంబము శోకసముద్రంలో మునిగింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మాజీ జెడ్పిటిసి పుల్లాల నాగిరెడ్డి పక్కిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## జడ్పీహెచ్ పాఠశాలలో జి 20 నేషన్స్ మాక్ సమావేశం

**ప్రజాశక్తి - వెలుగోడు**

వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో జి20 నేషన్స్ మాక్ సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులు వివిధ దేశాల జాతీయ పతాకాలను స్వయంగా తయారు చేసి జి 20 దేశాల అధ్యక్షుల పేర్లతో ఆసీనులై వారి వారి దేశాల అభివృద్ధి కోసం జి20 దేశాలతో కలిసి ఏ విధంగా పని చేయాలో అన్న విషయాలన్నింటినీ వారు విద్యార్థిని విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. సామాన్యునికి అర్థమయ్యే విధంగా జి20 దేశాల సమావేశ ఇతివృత్తాన్ని కళ్ళకు కట్టినట్లుగా పాఠశాల విద్యార్థులు స్పష్టంగా వివరించారు. విద్యార్థులు వివిధ దేశాల అధ్యక్షుల స్థానాలలో ఆసీనులై ద్వైపాక్షిక ఒప్పందాలు, చంద్రయాన్ 3 విజయవంత విషయాలు, డిజిటల్ ఇండియా, మేక్ ఇండియా మొదలగు విషయాలపై దేశం సాధించిన ప్రగతిని వివరించి భారత్ జిడిపి గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రావు అధ్యక్షత వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని సైన్సు ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య చొరవ చూపి విద్యార్థులను చక్కగా ప్రిపేర్ చేశారు. విద్యార్థులకు హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్ రావు, మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

జి 20 పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

# హైర్ బస్సు డ్రైవర్లను ఆదుకోవాలి : సిఐటియు

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

నందికొట్కూర్ ఆర్టీసీ డిపోలో హైర్ బస్సు డ్రైవర్లను ఆదుకోవాలని వ్యకాస జిల్లా సహకార దర్శి పి ఫకీర్ సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, ఎయిర్ బస్సు డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అంజి బాబుచిన్న, అన్నారు, శనివారం స్థానిక భరత్ కాంప్లెక్స్‌లో ఎయిర్ బస్ డ్రైవర్ల సమావేశం, సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాకాస జిల్లా సాయం కార్యదర్శి పి ఫకీర్ సాహెబ్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ, ఎయిర్ బస్సు డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అంజిబాబు చిన్న మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో ప్రైవేటు ఎయిర్ బస్సుల్లో పనిచేస్తున్న డ్రైవర్లకు యజమానులు చెల్లిస్తున్న వేతనాలు సరిగా చెల్లించలేదని వీటి గురించి డ్రైవర్స్ యజమానులను ప్రశ్నిస్తే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తు న్నారని, యజమాన్యం, ఆర్టిసి అధికారుల మధ్య నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యజమానులు అర్థం చేసుకొని ఆర్టీసీ ఎయిర్బస్ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించి పెరిగిన నిత్యవసర వస్తువు ధరలు అనుగుణంగా జీతాలు పెంచి, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సర్వీస్ తగ్గ జీతాలు చెల్లించాలని కోరారు. ఇన్సిడెంట్ జరిగితే యజమాని స్పందించాలని, డిపోలో అధికారుల ఒత్తిడి మానుకోవాలని, తదితర సమస్యలు పరిష్కరిం చాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందో ళన చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం ఎయిర్ బస్సు డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా అంజిబాబు చిన్న, ఎస్ రవి, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిగా, సుబ్బయ్య, బి శ్రీనివాస్, ట్రెజరీగా నాగేంద్ర, 11 మంది, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోశ్రీరాములు, రాజు, బి గోవిందు, నాగార్జున, చాంద్ బాషా, సమ్మద్, తదితర ఎయిర్బస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## చంద్రబాబు అవినీతి బయట పడింది : ఎమ్మెల్యే

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**ప్రజాశక్తి - బనగానపల్లె**

తాను నీతిపరున్ని అని గొప్పలు చెప్పుకొనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతి నిజస్వరూపం నేడు ప్రజల ముందు బయట పడిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్కిల్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని నిర్ధారణ కావడంతోనే సిఐడి అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మంగవరపు శంకర్ రెడ్డి, పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, భానుముక్కల పరపతి ప్రాథమిక సహకార సంఘం కన్వీనర్ నీలి శ్రీనివాసులు, వైసిపి మైనారిటీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, అత్తార్ జాహీద్ హుస్సేన్, ఎవరెస్ట్ బాబు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

**చట్టానికి ఎవ్వరు అతీతులు కాదు**

**- వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్**

**చాగలమర్రి :** చట్టం దృష్టిలో అందరూ సమానమే అని చట్టానికి ఎవ్వరు అతీతులు కారని వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ అన్నారు. శనివారం చాగలమర్రిలోని వైయస్సార్ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ కేసులో సిఐడి అధికారులు అరెస్టు చేయడాన్ని తెలుగుదేశం నాయకులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై అభాండాలు వేయడం తగదన్నారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్నదని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశానని గొప్పలు చెప్పే చంద్రబాబు ఈ కేసులో ఎలాంటి తప్పు చేయలేదని నిరూపించుకోవాలని వారు చాలెంజ్ చేశారు. ఈ సమావేశంలోసీనియర్ వైసీపీ నాయకుడు గోడిగెనూరు ఎంపీటీసీ పత్తి నారాయణ, చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పం చ్ షేక్ సోహెల్, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, మండల కో ఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, జిల్లా సేవాదళ్ మాజీ అధ్యక్షుడు చుండూరి వెంకటరమణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, నాయకులు గేట్ల మహబూబ్ సాబ్, పార్టీ మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న కార్యదర్శి షేక్ బాబూలాల్

# తగ్గుముఖంలో అతిసార

**ఆత్మకూర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ కాంతారావు నాయక్**

**ప్రజాశక్తి - పగిడ్యాల**

మండలంలోని పగిడ్యాల, బీరవోలు, ఆంజనేయ నగర్ గ్రామాలలో శనివారం అతిసార వ్యాధి తగ్గుముఖం పట్టిందని, ఆత్మకూర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ కాంతారావు నాయక్, మండల వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత మూడు రోజుల నుంచి పోలిస్తే శనివారం తక్కువ కేసులు వచ్చాయని వారు తెలిపారు. 13 అతిసార బాధ్యతలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ కాగా 10 మంది డిశ్చార్జ్ అయినట్టు వారు తెలిపారు. అనంతరం ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటి తిరిగి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని ఆశ వర్కర్లకు వారు సూచించారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని క్లోరిన్ గులికలు వాడే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బం దికి ఆదేశించారు. ప్రతి ఇంటింటా తిరిగి ప్రజలను పరిస్థితులను సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు. అంతకు ముందు రాష్ట్రం ఎంటమా లజిస్ట్ వెంకటేశ్వర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిం చారు. అతి సార సోకిన బాధ్యతలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. బాధితులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. నిత్యం జాగ్రత్త పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామగురప్ప, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశంలో మాట్లాడు తున్న వైద్యులు

యువతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

## పేదల పక్షపాతి సిఎం జగన్ : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - నంద్యాల రూరల్**

సిఎం జగన్ పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 8వ వార్డులో 146 వ రోజు శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు ఇంచార్జ్ నిజాంఖాన్ కౌన్సిలర్ తౌహీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌ను, ఎమ్మెల్యేగా తనను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వార్డు వైసిపి నాయకులు గన్నీ బ్యాగ్స్ షేక్ష, ఆమిన్, హుస్సేనా. రియాజ్,సలీమ్, రషీద్, దాసరి మహేష్, కాల్వ ఆదినారాయణ, కాశీం, ఫరూక్, మాలిక్ భాష, ఖాజా ఖాన్, అన్వర్, ఆర్టీసీ వలి, రసూల్,షఫీ, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కొలను భారతి అభివృద్ధిలో పురోగతి లేదు

**- శ్రీ శారద పీఠం పీఠాధిపతులు శ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి**

**ప్రజాశక్తి - కొత్తపల్లి**

అమ్మవారిని దర్శించుకుంటున్న శివయోగేంద్ర సరస్వతి స్వామి

రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయం కొలనుభారతి ఆలయం కొలను భారతి క్షేత్ర అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్యమా అని సంవత్స రాలు గడుస్తున్న ఆలయ నిర్మాణ పనుల్లో పురోగతి లేదని కాకనురు శ్రీ శారద పీఠం పీఠాధిపతులు శ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు. శనివారం కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి సరస్వతి దేవి ఆలయంలో పలు విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ పరిసర ప్రాంగణంలో ఉన్న సప్త శివాలయాలను తిలకించి విశేష పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయం ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, అయితే గత కొన్ని సంవత్సరాల నుంచి క్షేత్ర అభివృద్ధి ముందుకు సాగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా ఉందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కొలను భారతి అమ్మవారి దర్శనం కోసం వస్తున్న భక్తులకు సరైన సౌకర్యాలు లేవన్నారు. సంవత్స రాలు గడిచిన ఆలయ నిర్మాణ పనుల్లో ఎటువంటి పురోగతి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనుల విషయంపై ఉన్నతాధికారులకు దేవాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళడం జరుగుతుందని తెలియజేశారు.

## కౌన్సిలర్ చిన్న రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు : చైర్మన్

**ప్రజాశక్తి - నందికొట్కూరు**

నందికొట్కూరు పట్టణంలోని ఏబీఎం పాలెం 1వ వార్డు కౌన్సిలర్ కాటేపోగు చిన్న రాజు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్ చిన్న రాజుకు దృశ్యాలవతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కౌన్సిలర్లు, వార్డుల ఇన్చార్జీలు అందరు కలిసి కౌన్సిలర్ చిన్న రాజుకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నాయకులు ధర్మ, సింగారం రంగ, కౌన్సిలర్ లు రవూఫ్, లాలూ మోహన్ రవిశంకర్ వరప్రసాద్, హామీద్ మియ్యా, రమేష్,వార్డుల ఇంచార్జ్ లు ఉస్మాన్ భేగ్, బి రమేష్, బొట్టు రవి,శాలు మియ్యా, శ్రీ నంది కళాశాల ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

విద్యార్థులు ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని కెవి సుబ్బారెడ్డి కళాశాల డైరెక్టర్ భూమా శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలన్నారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యం ఏర్పరుచుకోని, లక్ష్యసాధనకై కృషి చేయాలన్నారు.

## ఆలయ ఆదాయం రూ.9.55 లక్షలు

**ప్రజాశక్తి - బేతంచెర్ల**

బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలిసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి, అమ్మవార్ల ఆదాయం రూ.9,55,114 ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ సీతా రామ చంద్రుడు తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా స్వామివారి దర్శించడానికి భక్తులు శనివారం తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. భక్తులు తరలిలాలు, మొక్కుబడులు, కేశఖండనం, లడ్డు ప్రసాదం, సేవా టికెట్లు, రూము బాడుగలు, ద్వారా ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదం అందజేశారు.

# చంద్రబాబు అరెస్టుపై నిరసనాగ్రహం

**5వ పేజీ తరువాయి...**

యాగంటి పల్లె తపాల పెద్ద దస్తగిరి, పసుపుల కామేష్, చిన్న రాజుపాలెం నరసింహ, రామాంజనేయులు, వెంకటాపురం గడ్డం చిన్నారెడ్డి పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** చంద్రబాబు నాయుడు అరెస్టు అమానవీయ చర్య అని తెలుగు రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకష్ణారెడ్డి పేర్కొన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో రాస్తారోకోను నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వరెడ్డి, పట్టణ టైలర్ అసోసియేషన్ సభ్యులు, సాహెబ్ భాష, సాదిక్, యాదవ్ కుమార్, బిజినవేముల రాధాకృష్ణమూర్తి, షరీఫ్, రామకృష్ణ, నరసింహమూర్తి, వడ్డే శ్రీనివాసులు, లాయర్ రమేష్ చౌదరిలు పాల్గొన్నారు.

**అర్ధరాత్రి నుండే టిడిపి ఇన్‌చార్జీలు నిర్బంధం**

**బండి ఆత్మకూర్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అరెస్టు అనంతరం అర్ధరాత్రి నుండి ఉమ్మడి కర్నూలు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలను, ముఖ్య నేతలైన బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, బీవీ జయ నాగేశ్వర రెడ్డి, భూమా బ్రహ్మానంద రెడ్డి, బిటి నాయుడు, డోన్ ఇంఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలను బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. పోలీస్ స్టేషన్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ మాజీ ప్రజాప్రతినిధులైన తమకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్ల కిందనే కూర్చోబెట్టి నిరంకుశంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. వైసిపి పాలన బ్రిటిష్ పాలనను తలపిస్తోందన్నారు. అనంతరం విడుదలైన వారు టిడిపి మండల ఇన్చార్జి నందిపాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు బస్టాండ్ ఆవరణలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ నిరసనలో టిడిపి నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, బొల్లవరం మల్లేశ్వర రెడ్డి,బైరెడ్డి సుబ్బారెడ్డి,మనోహర్ చౌదరి,వెంకటాపురం శ్రీనివాసులు, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ/మహానంది :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియను శనివారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని మహానంది పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అలాగే టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ రామ్‌లను బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.. మరోవైపు నంద్యాల పార్లమెంటు అధికార ప్రతినిధి రాము యాదవ్, భూమా సందీప్ రెడ్డి, గుంప్రమానుదిన్నె నాయకులు మోహన్ రెడ్డి లను పోలీసులు గహ నిర్బంధంలో ఉంచారు.

**చంద్రబాబు అరెస్టు అక్రమం : మాజీ మంత్రి అఖిలప్రియ**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమం, అన్యాయమని మాజీ మంత్రి అఖిలప్రియ విమర్శించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయన్నారు. చంద్రబాబు అరెస్టు రాష్ట్రంలో వైకాపా దిగజారుడు రాజకీయాలకు ఉదాహరణ అన్నారు. ఎన్ఎస్జి రక్షణ ఉన్న నాయకుడిని కేంద్రం అనుమతి లేకుండా ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. వైసిపి అక్రమాలపై రాష్ట్ర ప్రజలందరూ తిరగబడతారన్నారు.

**రాష్ట్రం అగ్ని గుండంగా మారింది : ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**

**డోన్:** వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అంతా అగ్ని గుండంగా మారిం దని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడి అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ డోన్ పట్టణంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర, శ్రీనివాసులు యాదవ్‌ల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ధర్మవరం సుబ్బారెడ్డి వారితో మాట్లాడి బయటకు తీసుకొచ్చారు. కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, పట్టణ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, సీనియర్ నాయకులు టి.ఈ.వెంకటనారాయణ గౌడ్,అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, అడ్వకేట్ హారుణ్, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్,అడ్వకేట్ క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు:** పాములపాడు మండల నాయకులు ప్రధాన రహదారిపై సిఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం టిడిపి మండల నాయకులు గోవిందు, చంద్ర శేఖర్, తెలుగు యువత అధ్యక్షులు మధు కృష్ణ మాట్లాడారు. నాయకులు ఎన్ కృష్ణయ్య,సాములు, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి, ఉస్మాన్ బాష, నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో పటేల్ సెంటర్‌లోకార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య,వెంకటేశ్వర్లు యాదవ్, సంపత్ కుమార్ యాదవ్, అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** టిడిపి నాయకులు అంకిరెడ్డి, వెంకటేస్వరరెడ్డి, రామసుబ్బయ్య, రాంమోహన్, చిన్న సుంకయ్యల ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. **చాగలమర్రి :** టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్‌బాష ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుంచి గాంధీ సెంటర్ వరకు నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీని నిర్వహించారు.టిడిపి నాయకులు కొలిమి హుసేన్‌వళి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా ఆజిముద్దీన్, పట్టణ ఉపాధ్యక్షుడు ముల్లా షాబులు, ప్రచార కార్యదర్శి ముల్లాగాఫార్, ప్రధాన కార్యదర్శి ఆలంసా గారి హనీఫ్, తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సున్నిపెంటలోని అంబెద్కర్ సెంటర్‌లో టిడిపి నాయకులు నిరసనను తెలియజేశారు. నాయకులు జంకె రామ సుబ్బారెడ్డి, ఆడుసుమల్లి సుబ్బారావు రూపస్, సురేష్, ఉమా, పలనీ స్వామి, మల్లేష్, చిన్నబాబు,పీరా, రమణ పాల్గొన్నారు. **బేతంచర్ల :** టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, మాజీ జెడ్పిటిసి, బుగ్గన ప్రసన్న లక్ష్మిల బేతంచెర్ల పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, డోను నియోజకవర్గం సలహాదారులు చౌదరి, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** ఆత్మకూరు పట్టణంలో బస్టాండ్ ఎదురుగా కెజి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఉదయం నుండి ఆర్టిసి బస్సులను నిలిపివేశారు. దీంతో ఉపాధ్యాయులు, ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పోలీసులు టిడిపి శ్రేణులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బండి ఆత్మకూరు : నిరసనలో పాల్గొన్న ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ముఖ్య నేతలు

ఆత్మకూరు : నిరసనలో పాల్గొన్న టిడిపి నేతలు

బండి ఆత్మకూరు : నిర్బందంలో ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ముఖ్య నేతలు

మహానంది : మాజీ మంత్రి అఖిల ప్రియను నిర్బందించిన దృశ్యం

డోన్ : టిడిపి నాయకులతో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

కోవెలకుంట్ల : నిరసనలో పాల్గొన్న టిడిపి నాయకులు

బనగానపల్లె : నల్ల కండువాలు ధరించి నిరసన తెలుపుతున్న బీసీ, టిడిపి నాయకులు

నందికొట్కూరు: నిరసన తెలుపుతున్న మాండ్ర, నాయకులు

పాములపాడు : సిఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న